క్లుప్తంగా

సూర్యుడు ఉదయించక ముందే పెన్షన్ అందించే వాళ్లం



గుడివాడరూరల్: సూర్యుడు ఉదయించకముందే అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పంపిణీ చేసేదని పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు చేసిన రాద్ధాంతానికి అవ్వాతాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో కేవలం 10శాతం కూడా అమలు కాలేదన్నారు. మరోసారి అమలు చేయలేని హామీలను చంద్రబాబు మేనిఫెస్టోలో ప్రకటించారని, వీటిని ప్రజలు నమ్మవద్దన్నారు. హామీలన్నింటినీ అమలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి ప్రజలందరూ మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యేగా కొడాలి నాని, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకుడు ఎంవీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం



పామర్రు: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలో ఘంటసాల కళాపీఠం ఆధ్వర్యంలో బుధవారం కళాకారులను సన్మానించారు. కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీ కృష్ణ మాట్లాడుతూ పుటపర్తి సత్యసాయి కళాశాలలో సంగీతం నేర్చుకుని తమ తొలి ప్రదర్శనను అంకమ్మతల్లి ఆలయంలో ఇచ్చి అందరితో శభాష్ అనిపించుకున్న ముగ్గురు సన్నాయి, డోలు, గాత్ర కళాకారులను సన్మానించినట్లు తెలిపారు. ప్రగతి స్కూల్‌కు చెందిన ముగ్గురు ప్రతిభావంతులైన చిన్నారులను సన్మానించామన్నారు. ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ సనక పూర్ణచంద్రరరావు, కళాపీఠం గౌరవాధ్యక్షుడు కోటి పాండురంగారావు, సభ్యులు నాగ మహేశ్వరరావు, హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పింఛను నగదు పంపిణీ

తోట్లవల్లూరు: మండల వ్యాప్తంగా మొత్తం 6,825 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, వీరిలో 75 శాతం మందికి బ్యాంకుల ద్వారా పింఛను నగదును జమ చేస్తున్నామని, మిగిలిన 25 శాతం మందికి (నడవలేని స్థితిలో ఉన్న వారు) ఇంటింటికీ తిరిగి సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా నగదు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మద్యం అక్రమ విక్రయాలపై దాడి

పమిడిముక్కల: మండంలోని పెనుమత్సలో మద్యం అక్రమంగా తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో బుధవారం దాడి చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని రూ.780 విలువైన ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

7న బహిరంగ వేలం పాటలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసు బ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి చెందిన పలు షాపింగ్ కాంప్లెక్స్‌లలోని షాపులను లీజుకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాటలు ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య బుధవారం తెలిపారు. ఆలయానికి చెందిన ఎ-కాంప్లెక్స్‌లోని 1, 2 నంబర్ల షాపులు, బి-కాంప్లెక్స్‌లోని 6, 7, 14 నంబర్ల షాపులు, సీ-కాంప్లెక్స్‌లోని 2, 3 నంబర్ల షాపులు సంవత్సర కాలపరిమితికి లీజుకు ఇచ్చేందుకు వేలంపాటలు నిర్వహిస్తామన్నారు. కొబ్బరి చిప్పలు, కోడిగుడ్లు పోగు చేసుకునేందుకు, ఆవుపాలు, పూజా సామగ్రి విక్రయించుకునేందుకు వేలంపాటలు జరుగుతాయని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ధరావత్తు చెల్లించి పాటలలో పాల్గొనవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

5 నుంచి దుర్గా - గణేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

గణపేశ్వరం(నాగాయలంక): కృష్ణాజిల్లా దివిసీమ గణపేశ్వరంలో అయ్య వంశీయులచే నిర్మితమైన అత్యంత ప్రాచీన చారిత్రిక ప్రసిద్ధి గల దుర్గా-గణపేశ్వరస్వామి, సంగమేశ్వర స్వామి ఆలయాల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 5, 6, 7వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండల శ్రీరామచంద్ర మూర్తి(రాంబాబు) బుధవారం చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా 5న పుణ్యాహవాచన, మహాన్యాస పూర్వక ఏకాదశ వారాభిషేకాలు, పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెలను చేయడం, యాగశాలప్రవేశం, అంకురారోపణం, ధ్వజారోహణం, బలిహరణ కార్యక్రమాలు జరుగుతాయి. 6న గణపేశ్వరస్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ వారాభిషేకాలు, నిత్యోపాసన, జగజ్యోతి, ఎదుర్కోలు వేడుక అనంతరం రాత్రికి దుర్గా-గణేశ్వరస్వామి, పార్వతీ-సంగమేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం జరుగుతుంది. 7న రుద్ర హోమం, పూర్ణాహుతి, కొట్నాలు, వసంతోత్సవం, త్రిశూల స్నానం తదుపరి రాత్రికి రథోత్సవం, అన్నసమారాధన కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

కార్మికుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ పెద్దపీట

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: కార్మికుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే) సందర్భంగా కైకలూరు బైపాస్ రోడ్డులో శ్రీ వేంకటేశ్వర తాపీ వర్కర్స్ యూనియన్, వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వద్ద నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం, ఆటపాక బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ (బీసీడబ్ల్యుయూ) వద్ద జరిగిన మేడేకు ఎమ్మెల్యే బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కార్మికులు వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్సార్ సీపీ పాలనలో జరిగాయన్నారు. జిల్లాలోనే అతిపెద్ద వైఎస్సార్ గ్రీన్ విలేజ్, కైకలూరు రుద్రభూమి, కొల్లేటికోటలో అతిపెద్ద అనివేటి మండపం, పాతాళభోగేశ్వరస్వామి ఆలయాలను అభివృద్ధిపరచామన్నారు. వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద జరిగిన మేడే కార్యక్రమంలో భార్య వీరాకుమారితో కలసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, ఎంపీటీసీ సభ్యుడు మంగినేని రామకృష్ణ,, యూనియన్ అధ్యక్షుడు నాగిరెడ్డి కొండా, త్రిమూర్తులు, శ్యామయ్య, కన్నా శ్రీనివాసరావు, పిచ్చికల రామకృష్ణ, అయ్యప్ప, రాంబాబు, అక్కినాయుడు, యూనియన్ అధ్యక్షుడు కన్నా సాంబశివరావు, చొప్పాల రాము, సింగంశెట్టి రాము, కన్నా రమేష్, సిద్ధాబత్తుల శ్రీరామమూర్తి, కన్నా బాబు, పొన్నూరి జగన్, తోట నాని, వల్లారపు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. శీతనపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముఠావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జరిగింది. సంఘ అధ్యక్షుడు కట్టా తులసీదాస్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. కైకలూరులో పలు ముఠా సంఘాలు మేడే వేడుకను నిర్వహించాయి.



ఆటపాకలో మేడే సందర్భంగా జెండా వందన కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్

కార్మిక శక్తి ఎంతో గొప్పది

కైకలూరు: కార్మిక శక్తి ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. మేడే సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జెండా వందన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముఠా మేస్త్రీ దూళ్ల నాగేశ్వరరావు, కార్మికులు బాలాజీ, బ్రహ్మం, రామకృష్ణ, లక్ష్మణ, రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు గిరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



మేడేలో పాల్గొన్న ఎమ్మెల్సీ జయమంగళ

కలిదిండిలో..

కలిదిండి: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడేను కార్మిక సంఘం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలిదిండిలో మార్కెట్ యార్డ్ నుంచి కలిదిండి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కోరుకొల్లు, చినతాడినాడ, గురవాయిపాలెం, భాస్కరరావుపేట, మూలలంక, రామకృష్ణాపురం, పెద్దలంక, పెదపుట్లపూడి గ్రామాల్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మేడే జరిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు, సీఐటీయూ మండల అధ్యక్షురాలు షేక్ అబిదాబేగం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పోతురాజు బాలాజీ, పలు యూనియన్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్య, ఉద్యోగ ప్రణాళికపై అవగాహన సదస్సు

మండవల్లి: విద్య, ఉద్యోగ ప్రణాళికపై భైరవపట్నంలో కైకలూరు రాయల్ క్లబ్, స్థానిక సుధామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సూదాబత్తుల విజయ్‌కుమార్ అధ్యక్షతన బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటివేషనల్ స్పీకర్ మేడిశెట్టి కల్యాణ్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యా స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ, వ్యాపారాల సామర్థ్యం, నైపుణ్యాలను వివరించారు. దేశీయ, అంతర్జాతీయ వృత్తివిద్యా కోర్సులు, వాటి ప్రాముఖ్యత, ఇతర అంశాలను వివరించారు. గౌరవ అతిథులు రిటైర్డ్ హైస్కూల్ హెచ్‌ఎం గుడివాడ గోపాలకృష్ణ, లోకుమూడి హైస్కూల్ హెచ్‌ఎం పులగం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, భవిష్యత్ కోసం శ్రమించాలని, అందిపుచ్చుకునే ధోరణి అలవర్చుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మండవల్లికి చెందిన సాయిశ్రీ, ముదినేపల్లికి చెందిన దీక్షిత, కైకలూరుకు చెందిన లలిత, కలిదిండికి చెందిన నరసింహులకు జ్ఞాపిక, ప్రోత్సాహక నగదు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కైకలూరు రాయల్ క్లబ్ సెక్రటరీ రామిశెట్టి విజయ్‌కుమార్, ట్రెజరర్ ఆచంట వెంకటరత్నం, ఉపాధ్యక్షుడు కీర్తి రాంప్రసాద్, వడ్లాని ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పదోతరగతి మెరిట్ విద్యార్థులతో నిర్వాహకులు

వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించండి

ముదినేపల్లి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని చినకామనపూడి, చిగురుకోట గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ తరఫున బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగనన్న పాలనలో అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు సంతృప్తికరంగా అందడంతో పాటు పేదల కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు నింపారని, ఈ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోకి రావాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్డీయే కూటమి నేతలు ఇచ్చే హామీలను నమ్మవద్దన్నారు. రెండు ఓట్లనూ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని, జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావడానికి సహకరించాలని కోరారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, చినకామనపూడి సర్పంచ్ చిట్టూరి నాంచారయ్య, చిగురుకోట ఎంపీటీసీ సభ్యురాలు పేరం నాగలక్ష్మి, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, నాయకులు మోత్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.



చిగురుకోటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న దూలం స్వాతి, మహిళలు

4, 5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం

కైకలూరు: నియోజకవర్గం నుంచి ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఈ నెల 4, 5 తేదీల్లో కైకలూరు పాత తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.భాస్కరరావు బుధవారం తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు అర్హత కలిగిన ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టండి



పోతుమర్రులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శ్రీఅనుపమ, వైఎస్సార్ సీపీ నాయకులు



చావలిపాడులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి

కలిదిండి: ఐదేళ్లుగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్దకోడలు శ్రీఅనుపమ కోరారు. పోతుమర్రు గ్రామంలో బుధవారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, దూలం నాగేశ్వరరావుకు ఆశీస్సులు అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని శ్రీఅనుపమ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల నాయకులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి ఇంటింటా ప్రచారం

మండవల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయం కోరుతూ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీమణి దూలం వీరాకుమారి చావలిపాడులో బుధవారం వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పోటీ చేస్తున్నారని, ప్రజలు వారికి ఆశీస్సులు అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరారు.

సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకే ఓటు



తాడంకిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సతీమణి హేమలీన



అగినపర్రులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కైలే సోదరి అనిత

తాడంకి(పమిడిముక్కల): సంక్షేమ పాలన కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి హేమలీన ఓటర్లకు సూచించారు. మండలంలోని తాడంకి గ్రామంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటరమణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీలక్ష్మితో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని గమనించి, రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

అగినపర్రులో..

అగినపర్రు(పమిడిముక్కల): సంక్షేమ సారథి, అభివృద్ధి ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత అన్నారు. మండలంలోని అగినపర్రు ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో బుధవారం సర్పంచ్ కోట మణిరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కినేని సతీష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ సభ్యుడు వంశీ, సర్పంచ్ రాంబాబు, నాయకులు బొబ్బా రామారావు, వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి పామర్రు ఎమ్మెల్యేగా కైలే అనిల్‌కుమార్‌ను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి పేర్కొన్నారు. మండలంలోని వల్లూరుపాలెంలో ఎమ్మెల్యే కైలే, ఎంపీ అభ్యర్థి సింహాద్రి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు కైలే సంజీవరావు, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అనూరాధ, నాయకులు గవాస్కర్‌రాజు, అజయ్, చంద్రశేఖర్, రామకృష్ణ, రూబెన్, శంకర్ పాల్గొన్నారు.


జగన్ పాలనపై ప్రజలకు పూర్తి విశ్వాసం

రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి

గుడివాడరూరల్: రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో నిర్వహిస్తున్న రివ్యూల్లో భాగంగా మంగళవారం రాత్రి గుడివాడ వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయానికి విచ్చేశామన్నారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాంగులేటి జయరాజు ఎంపీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. జయరాజుకు ఎంపీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో పార్టీ చాలా బలంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నాయకత్వంలో సీఎం జగన్ ఆలోచనలు రెండు కలుపుకుని గుడివాడలో పార్టీ చాలా చక్కగా నడుస్తోందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు, కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), వైఎస్సార్ సీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రామ్‌ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీసెల్ పట్టణాధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు శావ నాగజగన్ బాబూరావు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు ఓటమి భయం

గుడివాడరూరల్: ఓటమి భయంతోనే గుడివాడ టీడీపీ నేతలు దొడ్డిదారి రాజకీయాలకు తెరలేపుతున్నారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని) పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో 25వ వార్డుకు చెందిన 150మంది టీడీపీ కార్యకర్తలు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి కొడాలి చిన్ని, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కొడాలి నాని ఐదోసారి విజయం సాధించడం నల్లేరుపై నడకలాంటిదన్నారు. గుడివాడలో ఓడిపోతున్నామని తెలిసి ఎన్ఆర్ఐ బ్యాచ్ దొడ్డిదారి రాజకీయాలు ఆడుతున్నారన్నారు. వారి మాటలను చైతన్యవంతులైన గుడివాడ ప్రజలు నమ్మబోరన్నారు. ఎమ్మెల్యేగా కొడాలి నాని, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావు భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఎంవీ నారాయణరెడ్డి, కొంకితల ఆంజనేయప్రసాద్, అడపా పండు పాల్గొన్నారు.



పాంగులేటిని వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, నాయకులు

క్లుప్తంగా

సూర్యుడు ఉదయించక ముందే పెన్షన్ అందించే వాళ్లం



గుడివాడరూరల్: సూర్యుడు ఉదయించకముందే అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పంపిణీ చేసేదని పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు చేసిన రాద్ధాంతానికి అవ్వాతాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో కేవలం 10శాతం కూడా అమలు కాలేదన్నారు. మరోసారి అమలు చేయ్యలేని హామీలను చంద్రబాబు మేనిఫెస్టోలో ప్రకటించారని, వీటిని ప్రజలు నమ్మవద్దన్నారు. హామీలన్నింటినీ అమలు చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి ప్రజలందరూ మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే కొడాలి నాని, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకుడు ఎంవీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం



పామర్రు: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలో ఘంటసాల కళాపీఠం ఆధ్వర్యంలో బుధవారం కళాకారులను సన్మానించారు. కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీ కృష్ణమాట్లాడుతూ పుటపర్తి సత్యసాయి కళాశాలలో సంగీతం నేర్చుకుని తమ తొలి ప్రదర్శనను అంకమ్మతల్లి ఆలయంలో ఇచ్చి, అందరితో శభాష్ అనిపించుకున్న ముగ్గురు సన్నాయి, డోలు, గాత్ర కళాకారులను సన్మానించినట్లు తెలిపారు. ప్రగతి స్కూల్‌కు చెందిన ముగ్గురు ప్రతిభా వంతులైన చిన్నారులను సన్మానించామన్నారు. ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ సనక పూర్ణచంద్రరరావు, కళాపీఠం గౌరవాధ్యక్షుడు కోటి పాండురంగారావు, సభ్యులు నాగ మహేశ్వరరావు, హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పింఛను నగదు పంపిణీ

తోట్లవల్లూరు: మండల వ్యాప్తంగా మొత్తం 6,825 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, వీరిలో 75 శాతం మందికి బ్యాంకుల ద్వారా పింఛను నగదును జమ చేస్తున్నామని, మిగిలిన 25 శాతం మందికి (నడవలేని స్థితిలో ఉన్న వారు) ఇంటింటికీ తిరిగి సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా నగదు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మద్యం అక్రమ విక్రయాలపై దాడి

పమిడిముక్కల: మండంలోని పెనుమత్సలో మద్యం అక్రమంగా తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో బుధవారం దాడి చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని రూ.780 విలువైన ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

7న బహిరంగ వేలం పాటలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసు బ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి చెందిన పలు షాపింగ్ కాంప్లెక్స్‌లలోని షాపులను లీజుకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాటలు ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య బుధవారం తెలిపారు. ఆలయానికి చెందిన ఎ-కాంప్లెక్స్‌లోని 1, 2 నంబర్ల షాపులు, బి-కాంప్లెక్స్‌లోని 6, 7, 14 నంబర్ల షాపులు, సీ-కాంప్లెక్స్‌లోని 2, 3 నంబర్ల షాపులు సంవత్సర కాలపరిమితికి లీజుకు ఇచ్చేందుకు వేలంపాటలు నిర్వహిస్తామన్నారు. కొబ్బరి చిప్పలు, కోడిగుడ్లు పోగు చేసుకునేందుకు, ఆవుపాలు, పూజా సామగ్రి విక్రయించుకునేందుకు వేలంపాటలు జరుగుతాయని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ధరావత్తు చెల్లించి పాటలలో పాల్గొనవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

5 నుంచి దుర్గా - గణేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

గణపేశ్వరం(నాగాయలంక): కృష్ణాజిల్లా దివిసీమ గణపేశ్వరంలో అయ్య వంశీయులచే నిర్మితమైన అత్యంత ప్రాచీన చారిత్రిక ప్రసిద్ధి గల దుర్గా-గణపేశ్వరస్వామి, సంగమేశ్వర స్వామి ఆలయాల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 5, 6, 7వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండల శ్రీరామచంద్ర మూర్తి(రాంబాబు) బుధవారం చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా 5న పుణ్యాహవాచన, మహాన్యాస పూర్వక ఏకాదశ వారాభిషేకాలు, పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెలను చేయడం, యాగశాలప్రవేశం, అంకురారోపణం, ధ్వజారోహణం, బలిహరణ కార్యక్రమాలు జరుగుతాయి. 6న గణపేశ్వరస్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ వారాభిషేకాలు, నిత్యోపాసన, జగజ్యోతి, ఎదుర్కోలు వేడుక అనంతరం రాత్రికి దుర్గా-గణేశ్వరస్వామి, పార్వతీ-సంగమేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం జరుగుతుంది. 7న రుద్ర హోమం, పూర్ణాహుతి, కొట్నాలు, వసంతోత్సవం, త్రిశూల స్నానం తదుపరి రాత్రికి రథోత్సవం, అన్నసమారాధన కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

పేదల అభ్యున్నతి కోసం వైఎస్ జగన్ పోరాటం

ఎమ్మెల్యే కొడాలి నాని



ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: పేదల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగా పోరాటం చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని వలివర్తిపాడులో ప్రారంభమైన కొడాలి నాని ఎన్నికల ప్రచారం బుధవారంతో 35వ రోజుకు చేరుకుంది. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వైఎస్సార్ సీపీ శ్రేణులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిని, ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన వ్యక్తిగత సహాయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజలు ఎమ్మెల్యేకు వివిధ రూపాల్లో తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేనిఫెస్టో పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తాడన్నారు. కేవలం అధికారం కోసమే టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయన్నారు. టీడీపీ మేనిఫెస్టోతో తమకు సంబంధం లేదని బీజేపీ తప్పుకోవడంతో రాష్ట్రంలో కూటమి సర్కస్ మొదలైందని ఎద్దేవా చేశారు. 2019లో ప్రస్తుతం కూటమిలో ఉన్న నాయకులు నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అని తిట్టుకున్నారని, ఇప్పుడెందుకు కలిశారని నిలదీశారు. వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో 99 శాతం హామీలను సీఎం జగన్ నెరవేర్చారన్నారు. నియోజకవర్గ ప్రజలు ఐదోసారి కూడా తనను ఆశీర్వదించి సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తమ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, ఏఎంసీ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ కారే జోసఫ్, నాయకులు గిరిబాబాయ్, చిన్ని సత్యదుర్గాప్రసాద్, కలపాల కిరణ్, చింతా శ్రీనివాసరావు, పంచకర్ల వెంకట్, కె.రవికుమార్, మహిధర్, గుడివాడ రమేష్, కలపాల స్వరూప్, ఏలేటి ఆంజనేయులు, గంటా సురేష్, తోట రాజేష్, పిల్లి బెనర్జీ, చుండూరి శేఖర్, కర్రే నాని, నల్లమోతు జగదీష్, చింతాడి నాగూర్, బేతపూడి నవరత్నరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సకల జనుల సంక్షేమమే జగనన్న లక్ష్యం

పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్



పెదమద్దాలిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పెదమద్దాలి(పామర్రు): సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని పెదమద్దాలి, జమీగొల్వేపల్లి, కొమరవోలు, గాంధీఆశ్రమం, అడ్డాడ, ఐనంపూడి, కొండాయపాలెం తదితర గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున స్వాగతం పలికి, విజయ హారతులను అందిస్తూ ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించామన్నారు. ప్రతి గ్రామ రూపురేఖలను మార్చి అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు సేవ చేసుకుంటూ ప్రజా సేవకుడిలా ఉండడమే తన లక్ష్యం అని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర్‌రావును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. తొలుత ఆయా గ్రామాల్లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, అరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యులు కాకొళ్లు రాజ్యలక్ష్మి, తాడిశెట్టి శ్రీనివాసరావు, కారుమంచి నాగమల్లేశ్వరరావు, పీరత్నకుమారి, సర్పంచ్‌లు బందెల జెర్సీశాంతకుమారి, శాంతకుమారి, దిరిశం రత్నకుమారి, పామర్తి త్రినేత్రి, భట్టు పరంజ్యోతి, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పాలడుగు రాంప్రసాద్, జయరాజు, బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, బుల్లిబాబు, నాగేశ్వరరావు, శ్రీను, వెంకట్, రాఘవులు, పీ శ్రీనివాసరావు, జమీగొల్వేపల్లి, కొమరవోలు, అడ్డాడ పీఏసీఎస్ అధ్యక్షులు ధనలక్ష్మి, రామచంద్రరరావు, హరికిరణ్ పాల్గొన్నారు.

జగన్ పాలనపై ప్రజలకు పూర్తి విశ్వాసం

రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి



పొంగులేటిని వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, నాయకులు

గుడివాడరూరల్: రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో నిర్వహిస్తున్న రివ్యూల్లో భాగంగా మంగళవారం రాత్రి గుడివాడ వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయానికి విచ్చేశామన్నారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొంగులేటి జయరాజు ఎంపీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. జయరాజుకు ఎంపీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో పార్టీ చాలా బలంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నాయకత్వంలో సీఎం జగన్ ఆలోచనలు రెండు కలుపుకుని గుడివాడలో పార్టీ చాలా చక్కగా నడుస్తోందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు, కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), వైఎస్సార్ సీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రామ్‌ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీసెల్ పట్టణాధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు శావ నాగజగన్ బాబూరావు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు ఓటమి భయం

గుడివాడరూరల్: ఓటమి భయంతోనే గుడివాడ టీడీపీ నేతలు దొడ్డిదారి రాజకీయాలకు తెరలేపుతున్నారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని) పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో 25వ వార్డుకు చెందిన 150మంది టీడీపీ కార్యకర్తలు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి కొడాలి చిన్ని, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కొడాలి నాని ఐదోసారి విజయం సాధించడం నల్లేరుపై నడకలాంటిదన్నారు. గుడివాడలో ఓడిపోతున్నామని తెలిసి ఎన్ఆర్ఐ బ్యాచ్ దొడ్డిదారి రాజకీయాలు ఆడుతున్నారన్నారు. వారి మాటలను చైతన్యవంతులైన గుడివాడ ప్రజలు నమ్మబోరన్నారు. ఎమ్మెల్యేగా కొడాలి నాని, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావు భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఎంవీ నారాయణరెడ్డి, కొంకితల ఆంజనేయప్రసాద్, అడపా పండు, వెంపటి సైమన్, పసలాది శేఖర్, చుండూరి శేఖర్ పాల్గొన్నారు. వేశపోలు ఐలు నేతృత్వంలో అబ్రహం, ఏసు, ప్రసాద్, మోహన్, మధు కిరణ్, అభిషేక్, వంశీ, యేసు, దుర్గాప్రసాద్, చందు, అజయ్, నాగరాజు, నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబు మాయ మాటలు నమ్మొద్దు

గుడివాడరూరల్: మేనిఫెస్టో పేరుతో చంద్రబాబునాయుడు చెబుతున్న మాయ మాటలను ప్రజలు నమ్మవద్దని వైఎస్సార్ సీపీ నాయకుడు, ఎమ్మెల్యే కొడాలి నాని సోదరుడు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో బుధవారం 25వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్తలు కార్మిక నేత భక్తుల దుర్గారావు ఆధ్వర్యంలో పెద ఎరుకపాడు, కార్మికనగర్, వడ్డేర సంఘం, రైలుపేట, వాంబేకాలనీ, పాటిమీద, చెంచుపేట ఏరియాలకు చెందిన 200 మందికి పైగా టీడీపీ కార్యకర్తలు, కార్మికులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి కొడాలి చిన్ని, గొర్ల శ్రీను పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఓర్సు రాములు, ఓర్సు వెంకన్న, ఓర్సు సీనమ్మ, జానీ, సుల్తాన్, సమీర్, క్రీస్తురాజు, సాయి, మురళీ, ఏలియ, ఎలీషా, ఓర్సు నాగేంద్రమ్మ, మాలక్ష్మీ, ఏడుకొండలు, కొండ, బత్తుల నాగరాజు, ఏసుబాబు తదితరలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు అడపా జగదీష్, దుడ్డు చిన్న, మేండా చంద్రపాల్ పాల్గొన్నారు.



కొడాలి నాగేశ్వరరావు (చిన్ని) సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన చెందిన టీడీపీ కార్యకర్తలు

ఎర్రజెండా రెపరెపలు



గుడివాడరూరల్/పామర్రు : మేడేను పురస్కరించుకుని గుడివాడ, పామర్రు నియోజకవర్గాల్లో వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడింది. పలు చోట్ల కార్మిక సంఘ నాయకులు బుధవారం ఎర్రజెండాను ఎగురవేశారు. తొలుత ఆయా పట్టణాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ, సీపీఎం, ముఠావర్కర్స్ యూనియన్, సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకుంటాం



వైఎస్సార్ సీపీకి మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు

పామర్రు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా అనిల్‌కుమార్‌ను, సీఎంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామంటూ మండలంలోని అడ్డాడ, కొమరవోలు తదితర గ్రామాల్లో బుధవారం నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సంఘ నాయకుడు పావులూరి శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అందించారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై తమ అమూల్యమైన ఓట్లను వేసి పామర్రు ఎమ్మెల్యేగా కైలే అనిల్‌కుమార్‌ను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలన్నారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, నాయకులు పెద వెంకటరెడ్డి, కూరపాటి వెంకటేశ్వరరావు, నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు ప్రాకర్ల శివ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకే ఓటు



తాడంకిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సతీమణి హేమలీన



అగినపర్రులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కైలే సోదరి అనిత


తాడంకి(పమిడిముక్కల): సంక్షేమ పాలన కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి హేమలీన ఓటర్లకు సూచించారు. మండలంలోని తాడంకి గ్రామంలో సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకట రమణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీలక్ష్మితో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని గమనించి రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

అగినపర్రులో..

అగినపర్రు(పమిడిముక్కల): సంక్షేమ సారథి, అభివృద్ధి ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత అన్నారు. మండలంలోని అగినపర్రు ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో బుధవారం సర్పంచ్ కోట మణిరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కినేని సతీష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ సభ్యుడు వంశీ, సర్పంచ్ రాంబాబు, నాయకులు బొబ్బా రామారావు, వెంకటేశ్వరరావు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి పామర్రు ఎమ్మెల్యేగా కైలే అనిల్‌కుమార్‌ను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి పేర్కొన్నారు. మండలంలోని వల్లూరుపాలెంలో ఎమ్మెల్యే కైలే, ఎంపీ అభ్యర్థి సింహాద్రి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకుడు కైలే సంజీవరావు, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అనూరాధ, నాయకులు గవాస్కర్‌రాజు, అజయ్, చంద్రశేఖర్, రామకృష్ణ, రూబెన్, శంకర్ పాల్గొన్నారు.



వల్లూరుపాలెంలో ప్రచారం చేస్తున్న కైలే జ్ఞానమణి

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు



కొడాలి నాని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన పిన్నమనేని రవీంద్ర, రాజేంద్రప్రసాద్

నందివాడ: మండలంలోని పోలుకొండ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పిన్నమనేని రవీంద్ర, పర్వతనేని రాజేంద్రప్రసాద్ వైఎస్సార్ సీపీకి జై కొట్టారు. మంగళవారం రాత్రి పోలుకొండ గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ నాయకులు ఎమ్మెల్యే కొడాలి నాని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కొడాలి నాని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యురాలు దుర్గాకుమారి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, నాయకులు తోట నాగరాజు, కందుల నాగరాజు, చింతాడ నాగూర్ పాల్గొన్నారు.